


**Organised by NSS and Red Ribbon Club**

**KBN College**

**Vijayawada-1**

**(1-12-2023)**

On December 1, 2023, in observance of World AIDS Day, the NSS UNITS & RED RIBBON CLUB of KBN College organized an enlightening session on AIDS featuring Dr. G. Samaram from Vasavya Nursing Home, Vijayawada. With four decades of global impact, AIDS remains a significant health concern, particularly affecting regions like Africa where countless lives have been lost. Dr. Samaram emphasized that the youth is well-informed about this issue and highlighted that cohabitation poses no risk of disease transmission. He clarified that the primary causes of AIDS are blood transfusion and sexual transmission. Fortunately, various methods are now available to mitigate the severity of the disease. Worldwide, an alarming eight crore people have been affected by AIDS, making awareness crucial in overcoming this challenge.

Addressing the audience, Dr.V.Narayana Rao, Principal of KBN College, stressed the importance of ethical values in preventing such problems within society. Dr.M.Venkateswara Rao, Vice Principal, Dr.T.Bhagya Kumar, Incharge Principal of KBN Junior College, Sri Sk.I.Ali Basha, Convenor of Red Ribbon Club, and Sri N.Samba Siva Rao, Programme Officer NSS, actively participated in the event.

To further raise awareness, KBN College NSS & Red Ribbon Club volunteers joined an awareness rally organized by the Indian Red Cross Society on December 1, 2023, at 10:00 AM. The rally commenced from Gandhi Nagar and concluded at Tummalapalli Kalakshethram. Under the guidance of Sri D. Pavan Kumar, Programme Officer 2, Nss Unit, KBN College Vijayawada, 50 volunteers actively participated in the rally.









## Involvement of NSS students in Rally Conducted by Red Cross Society







## Press Coverage

**సాక్షి**

### ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐఎంఏ జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి.సమరం అన్నారు. దానికి అవసరమైన అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్‌ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమరం మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఎయిడ్స్ మహమ్మారి ప్రపంచాన్ని పట్టిపీడిస్తుందన్నారు. ఆఫ్రికా వంటి ప్రాంతాల్లో ఎయిడ్స్ వ్యాధి చాలా దారుణాలను సృష్టించిందన్నారు. హెచ్ఐవీ సోకిన వెంటనే దాని ఉనికి రక్తపరీక్షల్లో కనపడదన్నారు. మూడు దశల్లో వ్యాధి తీవ్రత పెరుగుతుందన్నారు. దేశంలో ప్రస్తుతం 23 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడిన వారున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇతర సంస్థలు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా దేశంలో 0.2 శాతం మాత్రమే ఉందన్నారు. ప్రిన్సిపాల్ నారాయణరావు మాట్లాడుతూ అవగాహన పెంచుకుంటే వ్యాధిని నిర్మూలించవచ్చన్నారు. అనంతరం డాక్టర్ సమరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ భాగ్యకుమార్, ఎన్‌ఎస్ఎస్ పీవోలు ఎన్.సాంబశివరావు, డి.పవన్‌కుమార్, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ అలీబాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సమరం

02/12/2023 | Vijayawada(Vijayawada West) | Page : 9
Source : https://epaper.sakshi.com/

**ABN ఆంధ్రజ్యోతి**

### ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ సమరం

● డాక్టర్ సమరం

వన్‌టౌన్, డిసెంబరు 1: ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరి కృషి అవసరమని డాక్టర్ సమరం అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా కేబీఎన్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భయంకరమైన ఎయిడ్స్ వ్యాధిపట్ల విద్యార్థి, యువతకు అవగాహన ఉండాలన్నారు. హెచ్ఐవీ రక్తమార్పిడి, లైంగిక చర్యల కారణంగా వ్యాపిస్తుందని తెలిపారు. వ్యాధి నివారణకు అనేక మందులు వచ్చాయన్నారు. క్రేబీఎన్ కళాశాలతో తనకు మూడు దశాబ్దాల అనుబంధముందని, సామాజిక కార్యక్రమాలలో కళాశాల ముందుంటోందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నారాయణరావు మాట్లాడుతూ, ఎయిడ్స్ సోకిన వ్యక్తి ఇంట్లో నెలకొనే దుర్భర పరిస్థితులను వివరించారు. వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ టి. భాగ్యకుమార్, ఎన్‌ఎస్ఎస్ పీవోలు ఎన్ సాంబశివరావు, డి. పవన్‌కుమార్, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఆలీభాషా తదితరులు పాల్గొన్నారు.

